

# సుప్రభ గారి కవితామంజరిలోని మూడవ భాగము.

భవదీయుడు
మాగంటి వంశీ మోహన్



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# భారతితో (6/11/00)

---

అజ్ఞానమ్మును పారదోలి వడిగా, అందించి ఆశీస్సులన్
ప్రజ్ఞా వంతము జేయగా మదిని, నిన్ ప్రార్థింప వచ్చేనిదే
విజ్ఞప్తిన్ మన మందు నుంచి,జననీ , ప్రేమంబుతో నీపికన్
ప్రజ్ఞన్ కొంచెమొసంగవే ..పదముతో వర్థిల్లగా ధాత్రిపై .

సిలకడ లేని మానసము నిచ్చలు నేదొక శంకనొందుచున్
కలతను బొందునెందుకనొ,కారణమేమియు గోచరింపదే !
తలపుల నిల్చి నీవె యిక దారిని జూపుచు కూతుకీయెడన్
పెలుగులనింపి యీహృదిని,వేడుక జేయుము నీదు పల్కుతో.

ఏ రాగంబును నంటనీక నెడదన్ నేవేళనందైననున్,
నీరూపంబునె నిల్పి డెందమునిటన్ నిత్యమ్ము సేపించగా
పారావారము గాగ పల్కులిడుచున్, భావమ్ములోనుంచి నన్,
పైరాగ్యంబును ,జ్ఞానమున్ మరియు సద్భక్తిన్ ప్రసాదింపవే!

ఏలోకంబుయు కోరబోవదలచన్, ఏ మోసమున్ లేదులే,
మ్రోలన్నిల్చిన జాలు నీవు నెలమిన్, పూజించి నాకైతతో
నాలోకించుచు నీదుమోమె సతతంబానందమున్ బొందుచున్
కాలంబంతయు పెళ్ళబుచ్చగలనే, కాదంబరీ, నమ్మవే!

చవులూరించెడి పల్కుతోడ ప్రియమౌ ఛందమ్ము నే కూర్చి, నా
కపితా పుష్పము పాదపీఠినిడుచున్ గానమ్ములన్ జేయుచు
న్నవనిన్ కొల్వగ నెంచు కోర్కెనె యిటుల్నర్థింతునే గాని, ఓ
కవయిత్రిన్నని బేరుబొందు తలపున్ గాంక్షింపనే బల్కులన్

పిధి నాకిచ్చిన కాలమేదొ నికపై పెచ్చించి నీసేవనే
యెదలో నిల్పక నేమి పేరు తలపుల్, నేక్లేశమున్ బొందకన్
పృథివిన్ పీడెడి కాలమందు సయితం పీక్షించి నీరూపె, నీ
వదనం పైననె దృష్టి నిల్పి విడనీ ప్రాణమ్మయున్ భారతీ !

సుప్రభ
**6-11-2000**
(కారులో- ఉదయము)



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కాఫీ కు ..
----------------

మ.

ఉడుకుంగాఫియె గొంతులోన పడగా, నుత్సాహము పొంగగా
వడిగా సాగగ బుర్రలందు తలపుల్.. పద్యమ్ములున్, తోడుగా
నెడదల్ పొంగగ జేయు గద్యములు సిట్లెన్నెన్నొ వచ్చేనయా!
తడవున్ జేయక రండు రండు తెలుగుల్ త్రాగంగ కాఫీసికన్ !

ఉ.

కప్పున నీళ్ళలో గలిపి కాఫిని, పాలును బంచదారలన్,
చప్పున మైక్రొవునిట చక్కగ చిక్కగ కోరినట్లుగా
నప్పటి కప్పుడే తమకు నాదరమొప్పగ కాచియిచ్చెదన్!
ఎప్పటి నుండియో మిముల నింటికి పిల్వగ నెంచుచుండినా
యిప్పుడె తీరుబాటయెను! ఏమను కోకిక నేగుదెంచుడీ!

కాఫికి తోడుగా నచట కారపు బూందియు, తీపిలడ్డులున్,
వేఫరు లెన్నొ బెట్టి మరి ప్రేమము తోడను ప్లేటులోన, నే
నాఫరు జేసెదన్ .కనుక, నందరు రండిక జాగుచేయకన్!
ఆఫరు అందలేదనుచు అల్లరి జేయక రచ్చబండపై..!

కిరీటము ( 8 భ గణములు, యతి 13 )

వేఫరు లెక్కడ తెచ్చెదరంచును పెద్దలు పిన్నలు ప్రశ్నల వేయక
ఆఫరు జేసిన వేమియొ తీసుక అమ్మకు నాకును మోదము గూర్చుడి.
ప్రాఫిటు నేదియొ కోరుచు పిల్పును పంపితినంచును మాత్రము తల్చక
సేఫగు రీతిని డ్రైవును జేయుచు చేరగ రండిక చెప్పిన దారినె.

కాఫరులన్నియు నెండక ముందరె కాఫికి పిల్వగ నెంచితి నంతియె!
ఏఫలమూయిటు కోరుచు మాత్రము నింటికి రమ్మని పిల్వగ లేదని
యా ఫణి భూషణు నానగ జెప్పుచు , నందరు వచ్చెడి లోపల నమ్మది
కాఫికి ,వెళ్ళెద నింటికి వేగమె ..కంజనివాసికి సాయము జేయగ ....

సుప్రభ
6-14-00



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పలుకో, పద్యములో ప్రసాదమను నా వాగ్దేవి ప్రత్యక్షమై
యలరన్ జేతును తెల్గు వారి ననుచున్నందించి కాఫీసిటన్
శిలసైనన్ గరిగింపజేయు స్వరమున్ జేయంగ తాగానమున్
వలదంచున్ పలికేటివార లెవరో భావింపగా లేనులే



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నమస్సుమాంజలి
------------------

ఉత్సాహ

ఆవ గింజ యంత కరుణ అంబ వాణి జూపగా
భావములవి పొంగి పొర్ల పద్యమాల రూపులో
పూవులనుచు పద్యములతొ పూజ జేయ తల్లికిన్
కోవిదులను పంపసాగె కూతురిచట కలియగా.

ఆవిధమునె కలిసికొంటి నవని పైననొక్కరిన్
వేవురికిట తెలిసినట్టి బేతవోలు బ్రహ్మమున్.
భావుకతయు బ్రహ్మ విద్య పాలునీళ్ళ రీతిలో
నావిబుధుని యందు కలసి యలరజేయునందరిన్.

విద్యలనిడు దేవి తానె వెలుగు జూప కూతు కా
హృద్యమయిన భాషతోడ నెదుట పల్కినట్లుగా
పద్యములను చదివి వారు భావమదియు చెప్పగా
మద్యమునెదొ గ్రోలినగతి మనసు పొంగె గోష్ఠులన్.

కవితనొకటి చదివి సభను కంటినీరు నొసగినా
వివిధములగు రీతులందు విప్పి చెప్పి యెన్నియో
ప్రవచనముల నందజేసి, భాగవతము లోనిదో
కవచమచట చదువగానె కంజనేత్రి వాణియే

అవని జేరి తాకినట్లు ననుభవమ్ము నీయగా
నవగతమయి యమ్మ మనసు నంటితినట పాదముల్.
కవుల నెంత మందొ నేను కలిసినాను గాని తా
మెవరొ కొద్ది మందె నాకు నిచ్చిరట్టి భావమున్

పూతమయిన మనసు తోడ పూజలెన్ని జేసెనో
ఆతనిపయి జల్లి అమ్మ యాశిసులను పూవులన్
వ్రాతలకిడి పల్కుసుధలు వ్రాయ జేయ నెన్నియో
ప్రాత కొత్త కలయికలగు గ్రంథరాజముల్ భువిన్.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శీతకిరణు వెన్నెల వలె చెలిమి నిండు నగవుతో
శ్రోతలనిట కట్టివైచు చురుకు జూపు మేధతో
నా తపనుని కాంతివోలె వాణి గూర్చు పలుకుతో
ప్రీతి గూర్చు గ్రంథములను పృథివి జనుల కీయగా
బేతవోలు నామమింక వెలిగి పోవ నీధరన్..
ఆతని తలిదండ్రులెంత యలరుచుందురో మదిన్!

పంచ చామరము

ప్రమోద మంది యెంతగానొ పద్య గద్య కైతలన్
విమానమెక్కి వెళ్ళుముందె వెల్లడించ భావముల్
సమాదరమ్ముతోడ నేను ఛందమందె నీగతిన్ (నేడిటన్)
నమస్సుమాంజలిచ్చుచుంటి నల్వరాణి ప్రేరణన్

సుప్రభ
**6-18-2000**
(ఉదయము- కారులో)



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎటుల దెలియ గలము?
---------------------

ఆ.వె

పడుచు దనము లోని పరవళ్ళతో సాగ
నెదురు దెబ్బ తగుల నదరి పోక
నేర్చుకొన్నదేదా నిలిపి నీ మనసందు
సాగనిమ్ము కలము సంతతమ్ము.

ఆది లోనె తగిలె హంసపాదనిజెప్పి
దిగులు నొందబోక తెలుగు వాడ!
పట్టు వదల బోక వ్రాయుచుండిన నీవు
పట్టు బడును అన్ని యిట్టె నీకు.

చూపబోకె నేను చురుకుగా కూర్చేవు
పట్టి యా సుగంధి పదము గతిని.
పంచ చామరంబు వ్రాసేవు వడివడి
పదములన్ని సాగ పరుగుతోడ.

కరము లోని కలము బిరబిరా వ్రాయగా
ఛందమట్లె పట్టి, సంతసించి
వారమందు నొక్క అరగంటయైననున్
గడుప మనుచు నిన్ను కలము తోడ
చెప్ప దలచు చుండ చిన్నగా నేనిట
భావమెరిగినట్లు వ్రాసితీవె.

అరుగు మీద నున్న అమ్మాయి నిచ్చట
నలర జేయ దలచి పలుకు తల్లి
పంపెనేమొ నిన్ను పద్యాల నవియిచ్చి
ఎటుల దెలియ గలము ఇంతి మనసు ?



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సుగంధి

పేరు దల్చి యాగనేల ? ప్రేమ, భక్తి జూపుచున్
జేరి వేగ పాదమంటి చేయ రాదొ సన్నుతుల్
కోరినట్టి వేవొ యిచ్చి కూర్మి జూపి వాణియున్
పేరు నొంద జేయ నిన్ను పృథ్వి పైన విద్యతో?

సుప్రభ
**7-21-2000**



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆటా- అట్లాంటా- అవధానము కొరకు
------------------------------------

అమ్మ యిచ్చిన పద్యములు

పరిచయము

కం.

తెలిసినది కొంచెమైనను
పలికించును తల్లి వాణి పద్యము తోడన్
కలవని దోసములందున
అలుగకుడంచును మరిమరి యర్థింతు మిమున్ !

శా.

స్పర్శించేనని శారదాంబ పదముల్ సంస్తోత్రముల్ సల్పుచున్
మెర్శి జూపుచు ఆనతిచ్చి పనుచన్, మెల్లంగ వచ్చేను న్యూ
జెర్శి రాష్ట్రము నుండి, అందరికిటన్ జేజేల నందించి, సం
దర్శింపంగను ఆంధ్రవైభవము ,నాత్మానందమున్ బొందగన్.

సభా వందనము

మ.

ప్రభ తా సుప్రభయై సభన్ చదువగా పద్యమ్ములీరీతిగా
అభిమానంబును జూపి, పల్కృతిడుచున్,ఆశీస్సులందించుచున్
విభవంబొప్పగ కూరుచుండి యెదలో వెల్గేటి శ్రీ వాణికిన్,
సభకున్, నాగఫణీంద్రుకున్నొసగుచున్ ఛందమ్ముతో వందనం

వర్ణన- కోరిన వృత్తము-ఇతివృత్తము

ఉత్సాహ

కొండలమును పొందబోక క్రొత్తదడుగనంచిటన్
అందరినిట జేర్చినట్టి అంబ వాణి మెచ్చగా
అందరికిట మనసు పొంగి హాయినొందునట్లుగా
పందెమేదొ ఒడ్డినట్లు పరుగు దీయు పదముతో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అందమౌ "త్రిభంగి" లోన "ఆంధ్ర వాణి" విభవమున్
అందరికిట జూపి వేగ నాశుకవిత ధోరణిన్
విందు జేయ మంచు మిమ్ము వేడుకొందు బుధవరా
వందనమ్ములిచ్చి మరల వందవేల శతముగా..

త్రిభంగి (42)

(ఉదాహరణ)

కనివిని యెరుగని ఫణితిని జరుగును
అని సభలన్ గొనియాడన్, అపి చూడన్, నామది వేడన్

అనయము గొలిచెడి వనరుహ నయనకు
మనసును తెల్పగ, పంపన్ అనుకంపన్,కూరి మి పెంపున్

అనఘులు తమకిట వినతిని సలుపుదు...
తెనుగుల గుండెలు పొంగన్ ,పదగంగన్ జూచిన భంగిన్

గణముల, స్వరముల చినుకులు గురియుడు
విని (కని) కవులందరు తుష్టిన్, సుమవృష్టిన్ రాల్చగ గోష్టిన్..

ధన్యవాదము

పం.చా

అమోఘమైన పల్కుతోడ "ఆట"లోనసీదినం
ప్రమోద మిచ్చినారు యంచు పంచచామరంబుతో
సమూహమందు భక్తి తోడ శర్మగారి కీయెడన్
నమస్సుమాంజలిచ్చుచుంటి నల్వరాణి కూతుగా...



PDF created with pdfFactory trial version www.pdffactory.com

---------

*

సమయాభావము వలన పరిచయము కొరకని యిచ్చిన పద్యాలు అవధానం లో చదువకుండా స్వీయకవితా పఠనము సమయంలో వాడుకొనటం జరిగింది.

"ఆంధ్రవాణి" ..తెలుగు భారతి లేదా తెలుగు పలుకు అనే అర్థాలలో ఏవిధంగానైనా వినియోగించి పద్యము చెప్పమని కోరాను...క్రిందిది అవధాని గారు చెప్పిన త్రిభంగి..

------

పలుకుల తళుకుల ఫలరసముల సిడ
బలవిధమై కృపసేయన్ సిరికాయన్ బంగరు చాయన్

మిల మిల మెరపుల చెలువపునొరపుల
తలపులలో రుచులూరన్ కళ మీరన్ కాంతులు జారన్

అలికిడి వినబడి అళిపదముల సడి
అలలలలై యసియాడన్ సిరిమేడన్ చెల్వము చూడన్

తెలుగుల వెలుగుల కలకల పదనుత
యిలవరమై వెలుగొందెన్ నుతినొందెన్ ధన్యత బొందెన్.

కష్టమైనది, సమయము తీసికొనేది ఇటువంటి శతావధానాలలో నివ్వటం ఉచితము కాదు అనే భావన వ్యక్తపరిచారు పెద్దలలో ఒకరు..కాని అవధాని గారు అటువంటి షరతు పెట్టనంతవరకు ఎవరికి నచ్చిన వృత్తాలలో వారు అడుగవచ్చని నేను భావిస్తున్నాను...

---------

తెలుసా లోనుండి రచ్చబండ పైకి జేరిన పాఠకులకు త్రిభంగి వృత్తము చిరపరిచితమేనని తెలుసు..రచ్చబండ పై నీ మధ్య జేరి, పద్యరచనలో నాసక్తి జూపుతున్న వారికొరకు ఈక్రింది వివరాలు...

త్రిభంగి ఉద్ధురమాలా వృత్తాలు లేదా ఉపరివృత్తాల కోవకు చెందినది..పురాతన కావ్యాల లోనూ ఆధునిక కావ్యాల లోనూ గూడ చాలా అరుదుగా కనిపించే వృత్తము..కాని వాగ్దేవి కృపాకటాక్షముతో అతి సాధారణమైన భాషలో ఈ కలము నుండి గత సంవత్సరము జులై/ఆగష్ట్



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నుండి ఇప్పటి వరకు 42 వెలికి వచ్చాయి.. పట్టుదలతో కూర్చుంటే కష్టమేమీ కాదు..ఇన్ని నిబంధనలా అని సంకోచించ వలసిన పనిలేదు...నడక పట్టివేసి గుర్తు పెట్టుకొంటే సరియైన ప్రేరణ వచ్చినప్పుడు పదాలు వాటంతట అవే నిర్ణీత స్థానాలలోకి చేరుకొంటాయి...

పద్య లక్షణములు

నాలుగు పాదాలు,ప్రతి పాదమూ మూడు భాగాలుగా /గతులతో నడుస్తుంది .పాదానికి 34 అక్షరాలు,42 మాత్రలు. 2,10,18 స్థానాలలో ప్రాస యతులు, మూడు చోట్ల అంత్య ప్రాసలు .. గణములు రెండు రకాలుగా చెప్పుకోవచ్చు. కాని నడకను తేలికగా పట్టివేయటానికి అనుకూలముగా యీ క్రింది విభజనిస్తున్నాను...

నల,నల,నల,నల
నల ...భ గగ.. స గ ...భ గగ

ప్రాస యతులు, అంత్య ప్రాసలు ఉన్న స్థానాలు
బ్రాకెట్లలో చూపిస్తున్నాను...

క(సి)పిసి యెరుగని ఫ(ణి)తిని జరుగును
అ(సి) సభలన్ గొనియా(డన్) ,అపి చూ(డన్) నామది
వే(డన్)....

అవధాని గారు జెప్పిన ఇంకొన్ని పద్యాలు వీలును బట్టి
త్వరలోనే పోస్ట్ చేస్తాను...

నమస్సులతో,
సుప్రభ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## అతివ ప్రయాణము-అట్లాంటా అనుభవాలు (1)

-------------------------------------

ఉత్సాహ

అంబ వాణి కరుణ జూపి యనుమతీయ చివరకున్
సంబరమున పైకి జేరి సర్ది కొంచు వస్తువుల్
అంబరమ్ము నంట నూహ యడుగు పెట్టి కార్మిలో
సంబరమది దాచలేక సాగి పోతి హాయిగా..

దరిని నుండి శారదాంబ దారి జూపుచుండగా
పరుగు దీయ కారు తాను బాట పైన వేగమే
యురుకు వేయు మనసు తోడ నూరి హద్దు దాటితిన్
తరలి పెళ్ళి "ఆట" జూడ తల్లి వాణి తోడుగా..

మంజరీ ద్విపద

న్యూజెర్సి దాటితి నుత్సాహ మొప్ప
డెలవేరు దాటితి నలవోక గానె
అటువైపు నిటువైపు నందమౌ తరులు
మొక్కజొన్నల చేలు ప్రక్కనే యుండి
యెక్కడకు పయన మీరీతి ననుచు
నన్ను వేయగ ప్రశ్న నవ్వుతూ తాము
ఆడుతూ పాడుతూ అట్లాంట జేరి
అలరదలచితి నండి ఆటాలో ననుచు

తే.గీ

సాగి పోయితి నేనెట నాగ బోక.
వేగ వేగమె యూళ్ళపి వెనుక బడగ
మేరిలాండును స్పీడున జేరు కొంటి
కోరు కొన్నది గమ్యము చేరువవగ

కాచి యుందురు తామట కాపు లనుచు
గతము లోనిపి ఘటనలు మతిని నుంచి
యెందుకైన మంచిది యని యించు కంత
జాగరూకత తోడను సాగి యచట



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సీస మాలిక

వర్జీనియా సీమ స్వాగతమ్మును జెప్ప
పాదమెట్టితచట ముదము మీర
కనుచూపు మేరలో కనిపింప పొగ ఆకు
కట్టుచున్ పద్యాలు కారు లోనె
ఛెసపీకు బ్రిడ్జిపై చేయగా యానము
డాలర్ల దశకము డబ్బు గట్టి
అటునిటూ సంద్రమ్ము అలరించు చుండగా
మిల మిలా మెరిసేటి జలములందు
అంచభామల బోలి హాయిగా నూగుచు
తేలేటి నౌకల తీరు గాంచి
తెలతెల్ల గానుండు జలపక్షులచ్చట
కలకలా రావమ్ము సలుపుచుండ
బ్రిడ్జి టన్నెలు లన్ని బిరబిరా దాటితి
ఎడదలో నుప్పొంగ బిడియ మదియు
పదిహేడు మైళ్ళది వారధి ,వారిధి
వెనుకబడెనటంచు మనసు పొంగ
చేరు కొంటినెటులో చీకటి బడుముందె
చెలిమి బంచు కొనెడి లలిత యిల్లు

సుప్రభ
**7-9-2000**

ఈ రోజు త్రిభంగి పోస్ట్ జేసిన ఒక అరగంటకు ఎవరిదో ఒక యీ మెయిల్ కు సమాధానము సిద్ధామని కంప్యూటరు ముందు కూర్చోగానే దానిని ప్రక్కన నుంచమని మరల యీ పద్యాలు వ్రాయించింది..అది మొదటి రోజు ప్రయాణము .. మరల తరువాతిది యెప్పుడిస్తుందో..



PDF created with pdfFactory trial version www.pdffactory.com

రావయ్య యికనైన..
--------------------

సీసము

అలమేలు మంగను అలరించు చుందువు
ఇలపైన నన్నేల ఏల రావు
శిలవోలె మారెనా నళినాక్ష హృదయము!
పలుకైన ఆడవు ప్రభతో ఇపుడు!

పెలలేసి కాన్ కలు తులలేసి సంపద
సీకీయ లేనసి సిరస నేమొ
దరహాసమైననున్ పిరియించబోవేల
పిరబూయ నామది పేడ్క నొంది

కడగంటి చూపైన పడదేమి నాపయి
తడపేల జేసేవొ తరుణి జేర
కలనైన జూపవు కమనీయ రూపము
పిలపించు చుండినా చెలి మి కొరకు

సితిపేను సీరూపె తలపులో సిత్యము
తెలిసినా సీకది తెలియనట్లు
ఆడేవ ఆటలు అచ్యుతా యీపిధి
పేడినా పినకుండ పిన్నపమ్ము

తోడుపై సీడపై తోషమ్ము సిడబోక
దూరాన గిరిపైన చేరినావ!
శ్రీలక్ష్మి పోలిక సిరులీయ లేనసి
పలుకైన ఆడవా బాగు బాగు !

కలములో పొంగేటి కపితా స్రవంతులే
వలపుతో జతజేసి పంచగలను
రావయ్య యికనైన రాజీవ లోచనా
ఉయ్యాల లూగించి ఉల్లమంత
ఆలించి పలించి అనురాగ మందించి
యెదపైన జేర్చి నన్నేలు కోగ!

సుప్రభ 7-11-00



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## స్రగ్ధర- మహాస్రగ్ధర
---------------------------

### మహాస్రగ్ధర

ఎదలోనన్ దిర్గుచుండన్ ఇదివరకటిదో వృత్తపాదమ్ము ఏదో
మదిలోనన్ వెల్గుచుండే మగువయు ననుకంపన్ అదే వృత్తమీయన్
కదలాడన్ హస్తమందీ కలముయు పలుకుల్ కాగితంపైన పెట్టన్,
ముదమారన్ బంపుచుంటిన్ మురిసిన యెద ఓ పూవుగా పిచ్చుకోగా

### స్రగ్ధర
**(పంచపాది )**

ఏదైనా పేరు పద్యం బిడమని యనుచో నిచ్చునో లేదా యంచున్
వేదాలన్ దాల్చు తల్లిన్ పిలిచితి మరలా, ప్రేమమున్ జూపమంచున్,
వాదమ్మున్ జేయబోకన్ పలుకులనిడ నా వాణియున్ వేగ వేగన్
సాదాగా నున్న పల్కున్ సహనము నిటనో ఛందమున్ కూర్చగా, నా
సాదాగా దోచు పల్కే జరజర మనుచున్ సాగి యో స్రగ్ధరాయెన్

### మహాస్రగ్ధర
**(స,త,త,న,స,ర,ర,గ య. స్థా 9,16)**

తలపందున్ నిల్చియుండున్, తలచిన క్షణమే తల్లి దా పల్కుచుండున్
అలరించన్ కూతు గుండెన్ అడిగిన విధమున్ అన్నియున్ రాల్చి ప్రేమన్
పలికించన్ పద్యమాలన్ వడివడినెదలో భావమున్ పొంగ జేస్తూ
తెలిపేనీ రచ్చబండన్ తెలుగులకిటులన్ దేపిచూపించు ప్రేమన్

### స్రగ్ధర
**( మ,ర,భ,న,య,య 8,15 య. స్థా)**

ఈరీతిన్ రాల్చగానే యెడదను అడిగానిందిరా కోడలమ్మన్
"వారేవా ! శారదాంబా! పలికితివని నే భావమున్ పొంగిపోగా
వేరే వృత్తాలనీకన్ వెనుకటి రకమే భిక్షగా వేసినావా?
చేరేనంచున్ పాదపీఠిన్ చిరుచిరు కవితల్ చిన్నగా రాల్చనేలా?
ప్రేరేపించేటి తల్లీ! రయముగ సుతతో వ్రాయగా జేయరాదా
ఓ రమ్యంబైన కావ్యమ్మొకటియయినా, ఉండి నా చెంత నీవే.

సుప్రభ **(7-15-2000)**



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అవధానంలో అడిగిన మహాస్రగ్ధర గుర్తుకు వచ్చి
కారులో వెళ్తూ ఆమెతో అన్నాను. ఈ పద్య మంటూ
ఉన్నదని గూడా మర్చిపోయాను..ఏదో నీవిచ్చింది
తీసికొనటం దప్పితే ఆ ఛందము గురించి ఈమధ్య
పరిశ్రమ చేయటం లేదు..కనీసము గణాలు కూడా
గుర్తు లేని స్థితికి వచ్చాను.. ఛందో దర్పణము
కూడా లేదు దగ్గర, గణాలు చూడటానికి"
అని..వెంటనే దాదాపు రెండు సంవత్సరాల క్రింద
వ్రాసిన వాక్యము గుర్తు జేసింది...."చదలేటిన్ బోటి
సాగన్ సరిగమ స్వరముల్ శారదా దేవి వీణన్"
..మహాస్రగ్ధర పాదము...ఆ పద్యము పూర్తి
కాగానే ఇది ఒక్కటి ఎలా పంపేది..దానికి తోడుగా
దాని జంట పద్యము స్రగ్ధర కూడా పంపగలిగితే
బాగుంటుంది కదా అని..దానికి కూడా గణాలు గుర్తు
లేక పోయినా.. మరలా ఆమే మొట్ట మొదటి స్రగ్ధర
పాదము గుర్తు జేసింది .."ఏదే పీ ప్రేమతోడన్
యిలపయి గురియున్ యింతికీ పల్కులన్నీ (పద్యమాలల్)"

ఈ రెండూ శార్దూలాల మాదిరిగా గంభీరంగా సాగే
వృత్తాలు.శంకరాచార్యుల రచనలలో చాలా
కనిపిస్తాయి. మన కావ్యాలలో కూడా అక్కడక్కడా
కనిపించేవే.కాని నా గంటంలో మామూలు భాషలో
మాట్లాడుకొంటున్నట్లు ,ఇవి వ్రాయటమెంత తేలిక అని
అనిపించేటట్లు పరుగెత్తించింది..కాని క్రొత్తలో
కపిరాజపిరాజితము, మానిసి వ్రాసిన తరువాత రెండు
మూడు వారాలు బ్రతిమాలితే కాని దయచూపలేదు
పీటిని ప్రసాదించటానికి.ఆ వృత్తాల పేర్లకు
మాత్రము ఇప్పటివరకూ అర్థము తెలియలేదు..(ఆరు
నిఘంటువులు చూసాను)



PDF created with pdfFactory trial version www.pdffactory.com

వివరాలు :-)
-----------

పం.చా

సితారు ఏదొ మ్రోగు చుండ చిన్నదాని గుండెలో
సుతారమొప్ప పల్కులన్ని చుట్టి పంప కైతగా
కుతూహలమ్ము పొంగెనమ్మ కొంత మంది కీతెరన్
ప్రతీక్ష జేయలేక సింక పంపినారె లేఖలన్

ఎలాటి వాడు? ఎవ్వరొక్కొ? ఎప్పుడాయె పరిచయం?
కలమ్ము దీసి మాకు గూడ కాస్త తెల్పు డంచనన్
అలాగె లెండి యంచు నేను నంపినాను ఉత్తరం
ఎలాటి వాడు ఎవ్వరన్న ఏమి చెప్పజాలుదున్?

అలాటి వాడు ఉండబోడు అంచు తోచు నామదిన్
కళానురక్తి, కావ్య శక్తి, కమ్మనైన స్వరముతో
చలాకియైన మాట కారి ..చక్కనైన రూపమే
కళామతల్లి సేవజేయు, కంజనేత్రి భక్తుడే

మిలాను నుండి వచ్చినాడు మించి పోవు ఠీవితో
గులాబి పూల గుచ్ఛమిచ్చి కూర్మి జూపి నాపయిన్
పిలాసమొప్ప తీసికెళ్ళి వేడ్క గాను షైరుకున్
అలా, అలా, సముద్ర తీరమందు జేరి మెల్లగా
జలాల తోడ నాడి యాడి సంజ వేళలోనటన్
వెలుంగు రేడు క్రుంకు చుండ వెళ్ళినాము రూముకున్

ఉత్సాహ

ఫోను జేసి, జేరి వేగ భోజనముల శాలకున్
మేను మేను తాకుచుండ మెత్తనయిన సీటులో
వాని ప్రక్క కూరుచుంటి వణకిపోవు నెడదతో.
వైను నేదొ ఆర్డరిచ్చి వాడు వచ్చు లోపలే

కరము లోన కరము నుంచి కనులు రెండు కలుపుచున్
చిరుత నవ్వు తోడ నేదొ చిన్నగాను పల్కగా
శిరము వంగిపోవ తాను సిగ్గు తోడ భారమై
విరిసి పోయె లోన గుండె ప్రేమ మీరు పల్కుతో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పూవు లాటి మనసు ఉన్న పూవు బోణి వంచు నే
సేవ చేయ వచ్చి నాను చిత్త మిచ్చి దేవికిన్
నీవు లేక నేను లేను నిజము చెప్పుచుంటినే
పూవు తావి కలసినట్లు వుండవచ్చు నంచటన్
మోవి పైన ముద్ర వేసె మోము తిప్పు లోపలే...
ఆవిరేదో పొంగి రాగ అతివ తనువు నంతటా

అలల వోలె పొంగుచుండ హాయియేదో గుండెలో
తెలియరాని భావమేదో దేహమంత ప్రాకగా
పలుకులాడ దలచి గూడ పలుకు రాక నోటిలో
కలనదేదో గాంచినట్లు కనులనప్పగించితిన్

పలుకు లాడ మనుచు వేడ పద్య మాల లంపుచూ
పలుకు తల్లి కూతుననుచు పలికిన చిలుకమ్మ ఓ
పలుకు గూడ పలుక దేమి వలపు నంత తెలిపినా?
గలగల మని పారు నేరు కడ్డు ఏమి వచ్చెనో
తెలుపవె మరి శారదాంబ తెలుప మంచు మెల్లగా
చెలియ చెంతజేరి తాను చిన్నగాను పాడుచూ
అలరజేయ నెంత గానొ ఆగ లేక క్షణమునున్
కిలకిల మని నవ్వి నేను కేలు మోడ్చి పలికితిన్

"పలుకు తల్లి కూతుకిచట వలపు నీవు తెలిపినా
పలుకుతల్లి అను మతీక పట్టలేవు ఈ కరం
తెలిపి నీదు భావనేదో దేవిని మురిపించినన్
చెలియ నీకు దక్కునోయి చిన్నవాడ తెలిసికో"

గళము విప్పె చిన్నవాడు కమ్మనైన స్వరముతో
పలుకుతల్లి కచటె చేయ ప్రణుతి నేదో భక్తితో
వలపు గొన్న వనిత ఏమొ ఫక్కుమంచు నవ్వగా
తలలు అన్ని తిరిగె వేగ తనవయిపుకు వింతగా

సుప్రభ
**7-16-2000**

ఇంతకు ముందు బంపిన "వీకెండ్".. అనే ఆంగ్ల కవితను జదివి మిత్రులొకరు కుతూహలముతో వ్రాసిన లేఖను జూచి తల్లికి జెప్పినప్పుడు సమాధానముగా, సరదగా అందించిన కవిత.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

తూగుటుయ్యాలలో..తొయ్యలి భావనలు
------------------------------------

ఉదయం నుండీ కురుస్తున్న వర్షము ఆగి పోయింది.
ఆకాశము పైన యింకా ఆ వాన మబ్బులు
తారాడుతూనే ఉన్నాయి.వాటి హృదయ భారము
తీరలేదో..చేయవలసిన పని పూర్తికాలేదో..
సూర్యుడు కూడా కర్మకు బద్ధుడైనట్లు మబ్బుల
చాటునే ఉండిపోయాడు. తెరలు ఎప్పుడు తొలగి పోతాయో,

ఈ చెర ఎప్పుడు వదలుతుందో అని చూస్తున్నాడేమో..
పదిగంటలు దాటుతున్నా ఆయన గారి దర్శనమే కాలేదు.
సూర్య కాంతి లేక పోయినా ఈ ఉన్న కొద్ది వెలుతురు
లోనే వర్షపు నీటితో తడిసిన ఆకులు నవనవ లాడుతూ
వింత అందంతో మనసుకు ఆహ్లాదం కలిగిస్తున్నాయి.కొమ్మలపై
ఆ ఆకులలో ఎక్కడో ఒదిగి ఒదిగి కూర్చున్న పక్షులు
తీయగా పలకరించుకొంటున్నాయి.. వాటికి తట్టి
ఉండదు ..వాటి గుసగుసలు, సల్లాపాలు, సంతోషాలు
క్రింద ఒకరు వింటున్నారని..విన్నా అర్థము కాదని
కూడా తెలిసి ఉండదు..(అని నాకనిపిస్తున్నది..వాటి
మనసులో ఏముందో గాని మరి?)

పెరటి ద్వారము వద్దనుండి ప్రకృతిని గమనిస్తూన్న
నాకు దానిని యెంత చూచినా తనివి తీరక తలుపు
దగ్గరగా వేసి వచ్చి పోర్చ్ లో నున్న తూగుటుయ్యాల
పైకి వాలి పోయాను. చల్లని గాలికి నెమ్మదిగా
ఊగుతున్న చెట్లనూ, ఆ పులుగుల పాటలనూ వింటూ
హాయిగా నేనూ ఊగటము మొదలు బెట్టాను.

..ఆగి పోయిందనుకొన్న వర్షము మరలా మొదలైంది
జోరుగా .గాలి వాటుకు కొంత జల్లు నావైపుకు
కొడుతున్నా లక్ష్యపెట్టకుండా అలాగే ఉండి
పోయాను...ఆ వర్షధారలను గమనిస్తున్న మనసు
ఎందుకో కొల్లూరు వైపుకు పరుగెత్తింది...



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆ ఊరు పరిసరాలు వదిలిపెట్టి దశాబ్దాలైనా కొన్ని స్మృతులు మాత్రము అలాగే నిలిచి పోయాయి కాల ప్రవాహంలో కొట్టుకు పోకుండా. నాన్న ఉద్యోగము పుణ్యమా అని కనీసము నాలుగయిదు ఊళ్ళు, చదువు పుణ్యమా అని యింకొక మూడు నాలుగూళ్ళు చూసినా కొల్లూరు అంటే మాత్రము ఏదో తెలియని అభిమానము, ఆత్మీయత పొంగి పొరలుతుంది గుండెల్లో..చనిపోయే లోపల ఆ ఊరు మరల ఒక్క సారైనా చూడాలని ఆశ. అది నెరవేరుతుందో లేదో చూడాలి మరి. ఆ రోజులలో అది పెద్ద పట్టణము కూడా కాదు..ఇప్పుడెలాటి మార్పులొచ్చాయో మరి..

ఆ యిల్లు మా స్వంతమేమీ కాదు. అద్దె యిల్లే. పెద్ద మేడా కాదు, మిద్దే కాదు. పెంకుటిల్లు గూడా కాదు. ఒక చిన్న పూరి యిల్లు..పెరటిలో వంటకు ప్రత్యేకంగా ఒక చిన్న గది., అదికాక వెనుక భోజనాల గది, మధ్య హాలు, ముందు రాతి అరుగులతో వసారా..

ఇంటికి వచ్చి ఆ అరుగుల మీద కూర్చొని ఎంతో మంది విద్యార్థులు నాన్న దగ్గర తెలియనివి చెప్పించుకొనడం నాకు ఇంకా గుర్తుంది. మట్టి బొంగరాలు చేసి ఆ గచ్చు మీద తిప్పుకోవటము గుర్తుంది.చీకటి పడిన తరువాత తమ్ముడికి స్నానం చేయిస్తున్న అమ్మవద్దకు వచ్చిన ఆరడుగుల త్రాచు పామును కొట్టి, చంపి, కర్ర మీద నుంచి తీసికొని వెళ్తున్నప్పుడు ఆ అరుగులపైకెక్కి భయముతో బిగదీసికొని పోయిన క్షణము సింకా మరిచిపోలేదు.

ఆ పామును చంపినందుకు అప్పుడు ఆయనకే మనిపించిందో ,నాకే మనిపించిందో గుర్తు లేదు కాని ఇప్పుడు మాత్రము ఉసూరుమనిపిస్తున్నది. లోపల తిప్పేస్తున్నది. ఏదో లోపలనుండి వెలుపలికి తోసికొని వస్తున్న అనుభూతి..ఎందుకు గుర్తు జేస్తున్నదో యీ మహాతల్లి యిప్పుడు అవన్నీ.

అదే అరుగుల మీద కూర్చొని కప్పు పరకల కంటుకొని, స్వచ్ఛతతో మెరుస్తూ, జారదామా వద్దా అని తటపటాయిస్తున్నట్లు ఒక నిముషము ఆగి, టప్ టప్పున క్రిందికి జారే నీటి బిందువులలో నేను



PDF created with pdfFactory trial version www.pdffactory.com

చూచిన అందాలు.. పైనుండి రాలి ఆ అరుగు ప్రక్క చిన్న
కాలువ మాదిరిగా పరుగులు తీస్తున్న వాన నీటిపై
పడి పెద్ద బుడగలుగా మారితే ఎంత సేపు ఆ బుడగ
నిలిచి ఉంటుందో చూడాలనే కుతూహలము, బుడగ
సన్నని తెరపై సూర్యకాంతి పడి ఇంద్ర ధనుస్సులా
అది రంగులు చూపిస్తుంటే కలిగిన ఆనందము..నాన్న
ప్రక్కన పెట్టిన చిత్తు కాగితాలు కొన్ని తీసికొని
అన్నయ్య మాదిరిగా కత్తి పడవలు చేయలేక పోయినా
మామూలు కాగితపు పడవలే చేసి నీటిలో వదలి ,
మునిగి పోకుండా ఎంతదూరము కొట్టుకు పోతాయో చూస్తూ
కూర్చున్న రోజులు...క్షణాలు..వాన నీటితో
నిండిపోయి నేలలో ఊపిరాడకేమో , ఎన్నో వాన
పాములు ఆ వర్షములో బయటకు వచ్చి ఎక్కడ బడితే
అక్కడ తిరుగుతుంటే, మనసులో ఒకరకమైన జుగుప్స
లాటి భావము కలిగినా ఏదో తెలియని కుతూహలముతో
చూస్తూ కూర్చున్న రోజులు, ఆ వానలోనే ఎక్కడనుండో
గాజు పురుగులు కొన్ని అరుగుల పైకి పాకి వస్తుంటే
అమ్మను బిలిచి, ఒళ్ళు జలదరిస్తుంటే,
భయంతో, చికాకుతో, కాళ్ళు ముడుచుకొని పడక
కుర్చీలో కూర్చున్న రోజులు...ఆమె యే పేపరు పైకో,
పూచిక పుల్ల పైకో యెక్కించి అవతల పార వేసే
వరకు కాళ్ళు క్రిందకు దించితే ఒట్టు!

ఆ అరుగులకు మాటలు వస్తే నాకు గుర్తు లేని
కథలు, కబుర్లు ఎన్ని జెబుతాయో మరి !

ఆ అరుగులే కాదు..ఆ ఇంటి ముందు ,పెనుక, చుట్టు ఉన్న
చెట్లు కూడా...

పెనుక పెరట్లో జామ చెట్టు, బొప్పాయి చెట్లు ఉంటే ,
ముందు పూల తోటలో నందివర్ధనాలు, నైట్ క్వీన్,
గన్నేరు, మంకెన, మందార , పూల పెలగ , చిలక
ముక్కు గన్నేరు పూలు, గులాబులు ఉండేవి..ఒక ప్రక్కగా
నీళ్ళ పంపు, దానికి దగ్గరగా ఉన్న చిన్న ప్రహరీ
గోడకు ఆనుకొని కాగితం పూల చెట్టు.. ప్రకృతి అనే
మాట ఉందని గూడా తెలియని ఆరోజుల్లోనే ఆ పూలు,
వాటి అందాలు గమనిస్తూ పరవశించి పోయేది మనసు.
నాన్నతో కలసి పీధి చివరగా ఉన్న దేవాలయము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

దర్శించినప్పుడు కూడా లోపల ఉన్న దేవుడి విగ్రహం కంటే ప్రాంగణంలో నున్న దేవగన్నేరు పూలు, పారిజాతాలు నన్ను ఆకర్షించేవి..ఎందుకు ఆ రాతి విగ్రహానికి మ్రొక్క మంటున్నారో కూడా తెలియని రోజులు..

అయిదారేళ్ళ వయసులో, సరదా పడుతున్నానని నాన్న తనవెంట హైస్కూలుకు తీసికొని వెళ్ళిన రోజు మాష్టారి అమ్మాయినని, ఆయన పై గౌరవమంతా నా మీద ఆప్యాయత గా, అభిమానంగా మార్చి అక్కడ ఉన్న విద్యార్థినులు ఆవరణలో చెట్లకు కట్టిన ఉయ్యాల పైకి యెక్కించి ఊపిన ఆరోజు...ఎత్తుగా నెదిగిన ఆ చెట్లకొమ్మల వంకా, ఆకాశము వైపూ చూస్తూ ఉయ్యాల లూగిన నా మనసులోని అనుభూతే ఈ రోజూ, ఈ క్షణములో కలుగుతున్నది.అనుభూతి అనే మాట,దాని అర్థము తెలియని అమాయకపు వయసులో నేను పొందిన అవ్యక్తమైన ఆనందమే యీ నిముషములో కూడా అణువణువునా వ్యాపిస్తూంది.వయసు పెరిగినా, లోని మనసు మాత్రము కొన్ని విషయాలలో ఇంకా మారలేదు..ఏముంది ఈ ప్రకృతిలో ఇంత పరవశము కలిగించటానికి ?

పూలూ, చెట్లే కాదు పరవళ్ళతో, ఉరవళ్ళతో పొంగే నదులను,కాలువలను జూచినా అలాగే అనిపించేది.ఇంకా సముద్ర దర్శనమే కాలేదు అప్పటికి. అప్పుడప్పుడు సాయంకాలాలు, నాన్న ఊరికి ప్రక్కనే ఉన్న ఏటి దగ్గరకు తీసికొని వెళ్తుంటే మధ్యలో ఉన్న కాలువపై చెక్కల వంతెన దాటటానికి గుండె వణికిపోయేది..అవి విరిగి ఎక్కడ పడిపోతానో అని.క్రింద పరుగులు తీస్తున్న కాలువను చూడగానే భయంతో కళ్ళు దిరుగుతున్నట్లనిపించి నాన్న చేయి గట్టిగా పట్టుకొని అవతలివైపుకు చేరినా, గట్టుకానుకొని సిందుగా ప్రవహించే కృష్ణమ్మను చూడగానే ఏదో తెలియని గౌరవము , ప్రేమ కలిగేవి లోపల ఒకవైపు భయం పీకుతున్నా....



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నీళ్ళంటే ఇప్పటికీ భయమే! ఐనా ఎవ్వరే మను కొన్నా
లెక్కపెట్టకుండా విద్యుక్తధర్మాన్ని నెరవేర్చుకొంటూ,
జగతికి మేలుగూర్చే సూర్య చంద్ర గ్రహ తారకావళి
మాదిరిగానే అందరికీ మేలు జేసే ఆ నదీ మతల్లులు
కూడా ఎంతగానో ఆకర్షిస్తాయి

నన్ను...వీటన్నిటిలోనూ భాగాన్నై..భావాన్నై,
బ్రహ్మాండమంతటా నిండిపోవాలని యేదో అర్థము
కాని తపన...

ఈ స్థూల శరీరం అంతా అంతశ్శక్తితో కోటానుకోట్ల
సూక్ష్మశరీరాలుగా మార్చివేసి, ఆకులో ఆకునై,
పూవులో పూవునై, నింగీ, నేలా, నిప్పూ, నీళ్ళూ
,గాలీ, వెలుతురూ, చుక్కలూ, చంద్రుడూ, సూర్యుడూ
ఒకటేమిటి అన్నిటిలోనూ నిండిపోయి, అణువణువులో
కలసి పోయి, ఆ ప్రకృతిలో భాగమై ఉండి పోయి
ఐక్యమైపోయిన భావంతో ఏదో ఏదో
చవిచూడాలనీ, ఆనందము అనుభవించాలనీ,
పులకరించి పోవాలనీ తపిస్తూ ఆక్రోశించే యీ
మనసుకు నేనూ ఆ విశ్వములో భాగాన్నేనని ,ఆ
విశ్వ చైతన్యమే నాలోనూ ప్రవహిస్తూ ఉందనీ యెంత
సర్ది చెప్పినా వినిపించుకోదు...అది, ఇది, నీవు, నేను
, అతడు, ఆమె అనే భేదమే లేని భావన
కావాలంటుంది, రావాలంటూంది...ఏం జెప్పను ? ఏ
విధంగా తృప్తి పరచను ? నేను ఒక మామూలు
మనిషిని. ఆస్థితి ఏవిధంగా లభిస్తుంది అసలు.
ఎంత ప్రయత్నము చేయాలి? ప్రాణము పోయిన తరువాత
కలియటము కాదు నాకు కావలసినది..నా బొందిలో
ప్రాణము ఉన్నప్పుడే, ఈ మనస్సుతో
ఆలోచించగలుగుతూనే అలా ఆ విశ్వ చైతన్యములో
భాగాన్ని అనే భావన, ఆ విశ్వైక భావన
కావాలి, నాకు..ఆ విశ్వచైతన్యమే, ఆ సృజనాత్మక
శక్తియే మనందరిలోనూ, వివిధ రూపాలుగా
వ్యక్తమవుతున్నదని తెలుసు .



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అది ఆటాలో కూర్చొని "వేయివసంతాలు"
చూస్తున్నప్పుడూ," సాహితీలహరి" లో శృజనాత్మక
శక్తి జూచినప్పుడూ, కలసిన ప్రతి మనిషిలోనూ
వ్యక్తమయ్యే భావుకత, బుద్ధికుశలత, వారి వారి
ప్రత్యేకత, ప్రావీణ్యత గమనించినప్పుడూ, నాకు
అదే రకంగా అనిపిస్తుంది.చిరుగాలికి ఊగే ఆకులూ,
తీయగా పాడే పక్షులూ, హాయిగా నవ్వే పూవులూ
పరుగులు తీసే సెలయేళ్ళూ, ఉరుకులు వేసే
హరిణాలూ, ఒకటే మిటి అన్నిచోట్లా, అందరిలోనూ అదే
విశ్వచైతన్యము, ఏదో ఒక రూపంలో కనిపిస్తున్నదని
తెలుసు..అయినా అందరూ వేర్వేరుగా కనిపించే ఈ
భావము పోయి ఒకటే శక్తి అన్ని రూపాలలో,
అందరిలో కనిపిస్తున్నదని ..ఛందములో నాకలములో
ప్రవహించే శక్తే, ఒకరి కుంచెలో చిత్రమై, ఒకరి
గళములో గానమై, ఇంకొకరి కరములో కథనమై,
ఒకరి పదాలలో నాట్యమై, కనిపిస్తున్నదని యీ అన్ని
సక్తులూ ఆ విస్వరూపుని దర్శనాలేనని ఒకటి
తక్కువ, యింకొకటి ఎక్కువ , ఒకరు గొప్ప, ఇంకొకరు చిన్న అనే
భావము పోయి అన్నిటినీ అందరినీ ఒకటిగా
చూడగలిగిన భావన నాలో నిండిపోవాలి..

ఒకరు ఏదో అన్నారని కృంగిపోకుండా, ఒకరు
మెచ్చుకొన్నారని పొంగిపోకుండా అన్నిటినీ ఒకేరీతిగా
తీసికోగలిగిన శక్తి, దృక్పథము కావాలి.అందరి
ఆనందం నా ఆనందమై ...నా ఆనందం అందరిదై నా
అనుభవంలోకి రావాలి.. ..పుస్తకాలు చదివి వల్లె
వేయటం కాదు..ఎవరో చెప్పారని చిలక పలుకుల
లాగా పలకటము కాదు ..మనిషికీ, మనిషికీ ఉన్న
సరిహద్దులు చెరిగి పోయి ఇతడు నలుపు, అతడు తెలుపు,
ఇతడు చైనా వాడు, అతడు రష్యావాడు, ఇతని భాష
హిందీ,అతని భాష ఉర్దూ,ఇతడు నావాడు,అతను
పరాయి వాడు,ఇతడు అందగాడు, అతను కురూపి,ఇతనికి
తెలివుంది,అతనికి లేదు, అనే భావనలే రాకుండా
అందరమూ ఒకటేననే సత్యము,అన్నివేళల్లోనూ నాలో
ఉండిపోవాలి. ఆ విశ్వైక భావన ఏదో నేను
చవిచూడాలి..అదే నాలో నిండిపోవాలి.కలకాలము
ఉండిపోవాలి. అదే నాకు కావలసింది..దానికొరకే
నా బ్రతుకు, పూజ, తపస్సు. అందలేసిది



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కోరుకొంటున్నానేమో తెలియదు..కాని యీ క్షణము ఈ
ప్రకృతిని చూస్తూ ఉంటే పొంగిన భావన
ఇది..చెలరేగుతున్న కోరిక ఇది..కూరిమితో కోరిన
పద్యము నందిస్తూ సరస్వతీ రూపంలో నన్నలరించే
ఆ విశ్వచైతన్యానికే, ఆ జగద్వ్యాపినికే, ఆ
శక్తిస్వరూపానికే విన్నవించుకొంటున్నాను ఇది
కూడా...ఈ కూతురి హృదయంలో ఉన్న అజ్ఞానము రూపు
మాపి, చుట్టూ ఉన్న చీకటి తెరలు తొలగించి తన
ప్రేరేపణతో కలిగిన యీ నా భావన వాస్తవం
జేయగల వెలుగు దారి చూపించమని, శక్తి నివ్వమని,
ఆ సత్యము అనుభవైకవేద్యము చేయమని...ఆ వెలుగు
కొరకు ఎదురు జూస్తూ

హృదయంలో పొంగే భావనలను, కలం పట్టి
కాగితం పైన పెట్టగలిగిన శక్తినిస్తున్న ఆ తల్లికి

శత కోటి నమస్కారాలతో,
సుప్రభ
**7-15-2000**



PDF created with pdfFactory trial version www.pdffactory.com

తొలగవమ్మ ...
----------------

తొలగ వమ్మ కుందేలా ..తొలగ వమ్మ ప్రక్కకు
బ్రతుకు పైన తీపుంటే.. వదల వమ్మ దారిని

చెప్పుచుంది నీకేనే తప్పుకోవె ఓ తల్లీ!
తప్పుకోవె అంటుంటే ..తిప్పుతావ కన్నులను
గొప్ప! నీకె ఉన్నట్లు!

చెవుల నేవొ ఆడిస్తూ చెవులపిల్లి నంటూను
ఎచట నుండి వచ్చేవే యిట్లు నన్ను పిసిగించ!
వేగ సాగు సమయాన బ్రేకు వేయ జేస్తావు
మొద్దు వోలె నిలుచుండి..బుద్ధి ఉంద ఏమైనా ?

తోటలెన్నొ నీకుంటే బాటపైకి రానేలా
ఆటలాడ కుందేలా!

తరుమ నిన్ను యీచోట జాగిలాలు లేవంటూ
మురిసి నట్లు వచ్చేవా ప్రొద్దు యైన పొడవకనే
పరుగులెడుతు బాటంట!
వేగ సాగు నీ కార్లే వేటకుక్కలగునమ్మా
మెత్తనైన యీ టైర్లే మృత్యువగునె కుందేలా..

నిలిచినావొ మొండిగా నలిగిపోవు నీతనువు
ఎముకలైన మిగలవే పెంకె ఘటమ నీకింక
చితికిపోవ నీ శిరము, చింది పోగ రక్తమది
ప్రేవులన్ని వెలువడి దారిపైన పడియుంటే
కావు కావు మంటూను కాకులన్ని మూగేనే
కొమరు మీరు నీ దేహం కుళ్ళి కుళ్ళి పోయేనే

హద్దులేమి లేవంటూ ప్రొద్దు ప్రొద్దుటే యిట్లు
దారులంట పరుగెడితే ..మసక మసక వెలుతురులో
ఎవరె నిన్ను చూచేది ? పాపమంటు తలచేది?
కారునిట్లు ఆపేది?
కోరి తెచ్చుకోనేలా ముప్పు నీవు కుందేలా ?



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఉండబోదు అందరికీ గుండెలోన ప్రేమమ్మ
సాగిపోవు కార్లన్నీ ఆగబోవు నీకొరకు
తొలగి పోవు ఒకపైపు..

మంచి కోరి చెబుతున్నా మనసులోని మాటేదో
కొంచెమైన తెలివుంటే బ్రతుక వలెను అనుకుంటే
చెపిని ఉంచి నా మాట దవుడు దీసి కుందేలా
పెళ్ళవమ్మ అటుపైపు .. మళ్ళి రాకు యిటుపైపు

పరుగులెడుతు పచ్చికపై, తిరుగుతూను అటునిటూ
తరుముకొంటు చిలకలను , కొరికి తింటు గరికలను
ఆడుకోవె కుందేలా, తోడునేదా జూసికొని
హాయిగాను ఉండవే... వేయబోక గంతులిట

దారిప్రక్క నిలుచుండి కబురులాడ యీరీతి
కాలమింక లేదమ్మా కలికి కింక కుందేలా
మనసు లోని మాటేదో నుడిపినాను నీతోడ
మదిని ఉంచి యీ పలుకు మసలుకోవె ప్రతిరోజు
పోయివత్తు నికనేను.. వ్రాయవలెను ఓ పాట....
వ్రాయవలెను ఓ పాటా...

సుప్రభ
7-18-2000
*

ఉదయం కారులో పెళ్తున్నప్పుడు దారికడ్డంగా వచ్చిన
కుందేలును జూడగానే పొంగిన గేయము


PDF created with pdfFactory trial version www.pdffactory.com

నా తెనుగు

------------

మాతృ భాష యనగానే మమకా..ర.. మెందుకు
మాతృ భూమి యనగానే మధుర భావ..నెందుకు
ఆ ... మాట లోన ఏముందో
ఆ.. నేల నేమి దాగుందో
తెనుగు అన్న ఆ మాట వీనులందు బడగానే
మనసు పొంగి పోయేను. కనులు రెండు నిండేను..

కృష్ణవేణి గలగలలై కోయిలమ్మ గళరవమై
పంచదార పలుకులునై అలరజేయు నా భాష
అందమైన దీ..భాష అవనికున్న ఓ... భూ ష

మిరపకాయ కారాలు చూత ఫలపు సారాలు
యతుల గతుల భారాలు పారిజాత హారాలు
చూపగలుగు నా.. భాష దివ్యమైనదీ.. భాష

అమ్మచేతి వడ్డనలా ..కమ్మ పెరుగు గడ్డలుగా
విందుజేయు నా భాష అందమైన దీ భాష
తలచుకొన్న చాలు నది, పులకరించు మేను యిది
తెలియరాని యనుభూతి ఒడలు నంత సిటప్రాకి
ఒడలు నంత సిటప్రాకి..

అచ్చ తెలుగు నుడికారం సంస్కృతాంగ్ల పదజాలం
కలసినట్టి ఆకారం తెలుగుభాష వ్యవహారం

అల్లసాని జిగిబిగిలో అల్లుకున్నదీభాషే
పోతనార్యు గంటములో తేనెలొలికె నా ..భాషే

అన్నమయ్య కంఠములో అలరజేసెనీభాషే
పల్లెటూరి పాటలలో పలుకుచుండునీ..భాషే

తిమ్మనార్యు కైతలలో ముద్దులొలికె నీభాషే
అమ్మ లాలి పాటలలో హాయిగూర్చు నీభాషే



PDF created with pdfFactory trial version www.pdffactory.com

కొండప్రజల నాలుకపై ఆడుచున్నదీభాషే
ఎండిపోవు బ్రతుకులలో, మండుచున్న గుండెలలో
రగులుచున్నదీభాషే...ఎగసిపడునదీభాషే

చిన్నిపాప గారాలు పెద్దవారి ఆరాలు
నవ్వుపూల మురిపాలు నెమ్మి జేయు నాట్యాలు
చూపగలుగు నాభాష సుందరమ్ము ఈ భాషా

యుద్ధభేరి రావాలు హోరు మనెడి కెరటాలు
శివుని ఢక్క నాదాలు వీణపైని రాగాలు
అన్ని చూపు నా తెలుగు అవని పైన ఓ వెలుగు
అవనిపైన ఓ వెలుగు...

ఛందమున్న పద్యాలు చక్కనైన గేయాలు
మిన్నయైన కావ్యాలు అన్ని ఉన్న నాభాష
సాటిలేని దీభాష మేటియైన దీభాష
తెలుగు తల్లి గుండెలలో పొంగి పొరలు ప్రేమములు
పలుకు తల్లి రూపములో నిండుండు వెలుగులను
పుణికి పుచ్చుకున్నట్టి పుణ్యరాశి ఈ భాష
పుడమి పైన లేదంటా దీనివంటి దో భాషా..
దీనివంటిదే భాషా
దీనివంటిదే...భాషా..........

సుప్రభ
7-19-2000
*

(Evening in the car-on the drive way)

భాషా పరిజ్ఞానానికి నోచుకొనకపోయినా నాది
తెనుగు భాష అని చెప్పుకోగలిగిన అదృష్టానికే
పొంగి పోతూ,తెలుగు నేలపై పుట్టించిన ఆదైవానికి
నమస్సులతో

809-7/20



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎలుగెత్తి పాడరా!
---------------------

ఎలుగెత్తి పాడరా ..తెలుగోడ..నీ..పాట
కలమూని వ్రాయరా.. కమ్మనిది... నీ మాట

సంద్రాలు దాటినా ,ఖండాలు మారినా
ఏ చోట నిలిచినా ఏ పనుల మునిగినా

అమెజానుకేగినా అమెరికా జేరినా
ఆంధ్రులము మనమంతా అవనిపై నొకటనీ

మారిననూ ఆకృతి మారదనీ సంస్కృతి
జీర్ణించి ఉందనీ అణువణువునందదీ

ఎలుగెత్తి చాటరా తెలుగోడా జైకొట్టి
ఎలుగెత్తి చాటరా తెలుగోడా జైకొట్టీ..

కులమంటూ మతమంటూ కుళ్ళేది చూపక
తెలుగంటే వెలుగంటూ తెలిసేటి రీతిగ
ఆలోచ నొకటయి అవగాహ నొకటయి
మానవాభ్యుదయమే మదినున్న కోర్కెగా

మనకున్న ధీశక్తి మన కళల ఆసక్తి
మహికంతా తెలియగా మన చరిత వెలుగగా
మనదైన సంస్కృతి మరువంపు వాసనై
మహినంతా నిండగా,

ఎలుగెత్తి పాడరా తెలుగోడ నీ... ఘనత..
కలమూని వ్రాయరా కమ్మగా... నీ.. కవిత..

తేనెకన్న తీయనిదీ తెనుగు భాష మనదిది
అన్నపూర్ణవంటిదీ ఆంధ్రభూమి మనదదీ
గతములోన ఉన్నదీ గరిమమెంతో ఎరుగనిదీ
కాదు.. లేదు.. అన్ననూ చెరుగబోని చరిత మది
చెరుగబోని చరిత మది..తిరుగులేని నిజము యిది



PDF created with pdfFactory trial version www.pdffactory.com

టంగుటూరి మనవాడు-- రుద్రమాంబ మన మహిళ
అల్లూరీ,కందుకూరి ,గురజాడా ,శ్రీ శ్రీలూ
అన్నమయ్య ,రామదాసు ,త్యాగరాజు ,విశ్వనాథా
బాపిరాజు,రామరావు,బాపూ లూ
నన్నయ్య తిక్కన,ఎర్రన్న పోతన
తిమ్మన్న సూరన ,వేమన్న భీమన
ఎన్నలేని సంఖ్యలో ఎంత మంది ఉన్నారో
ఎంత మంది ఉన్నారో....
తెలుగుతల్లి బిడ్డలు వెలుగు జిమ్మ రేఖలు

మదిని ఉంచి వీరిని పదము వేసి ముందుకు
చేయి చేయి కలుపుచు సాగిపొమ్మ తెనుగోడా
సమత, మమత తోడుగా.. సాగిపొమ్మ తెనుగోడా

మానవాళి హితమునే మనసు నుంచి నిత్యము
విశ్వశాంతి లక్ష్యమౌ వేదభూమి బిడ్డపై
తెలుగు తేజ మదియంత తేజరిల్ల ధరణిపై

ఎలుగెత్తి పాడరా తెలుగోడా ...నీ పాటా
కలమూని...వ్రాయరా.. కమ్మనిది నీ గాథా

తెలుగు జాతి నాదని తెలుగువాడ నేనని
శిరమెత్తి గరువంగా గిరినెక్కి చాటుచూ

గోదారి గంగమ్మ గళమెత్తి నట్లుగా
బెజవాడ కృష్ణమ్మ మురిపించి నట్లుగా

ఎలుగెత్తి పాడరా తెలుగోడా నీ ..పాట
కలమూని వ్రాయరా కమ్మనిది నీ.. కవిత

ఇలపైన ప్రాకగా ఎనలేని నీ ప్రతిభా..
నీ ప్రతిభా..నీ చరితా..నీ ఘనతా....
ఎలుగెత్తి పాడరా తెలుగోడా ..నీ పాటా

సుప్రభ
**7-21-00**
**( Night )**


PDF created with pdfFactory trial version www.pdffactory.com

నిద్రా దేవి ఒడిలోకి జారబోతూ వాగ్దేవి తో
అన్నాను..రోజంతా ఎదురు జూచినా రెండు వాక్యాలు
కూడా రాల్చలేదు..ఉదయము నీతో గడపలేదని
అలుకా ? అని . :-)

దేశాంతరాలు,ఖండాంతరాలు వలస వచ్చినా
మాతృభాషపై మమకారంతో, మాతృభూమిపై
అభిమానంతో ఏదో ఒక రూపంలో మన సంస్కృతిని
నిలపాలనీ, పునరుజ్జీవింపజేయాలనీ తపనతో
నిరంతరం పరిశ్రమించే సహృదయులందరికీ...సాదర
ప్రణామాలతో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## అడిగినదొకటీ...అందేదొకటీ

------------------------------

ఉ.

పద్యము తీయగావలయు పాడగ నేనట గోష్టినంచు నా
విద్యల నిచ్చు తల్లి పయి వేయగ చూపును ఒక్కసారి, తా
చోద్యము నేదొ గాంచినటు చూడ్కుల వేయుచు కూతుపైన, నీ
పద్యములిచ్చె వేగముగ వారిజ వాసిని ,ఏమి జెప్పుదున్!

హస్తమునందు పుస్తకము, నక్షర దామము నొందు దాల్చి యా
మస్తము పై కిరీటముతొ మానిత మయ్యెడి దేవి తాను నే
వస్తువు లేనియట్లుగను వ్రాయగ జేయుచు నిత్యమీగతిన్
కస్తిని యిచ్చు నామదికి, గంటము తానును కృంగిపోవగన్.

మౌనము దాల్చలేక మరి, మంచిది యెందుకు యివ్వవంచు నే
ప్రాణము తోడినా తనను, భావము లేమియు జెప్పబోక నా
గానము నేదొ జేయుచును కంజములోనట కూరుచుండునే
గాని, వినోదమిచ్చునది కమ్మని దొక్కటి రాల్చబోవదే.

చం.

అడుగుదునంచు నెప్పుడును నామెకు లోకువ యైతినేమొ, నే
నడిగిన వస్తువీయకను, నచ్చిన వృత్తమునైన రాల్చకన్
ఎడపెడ రాల్చునేవొ వడి, నెందుకు వచ్చిన బాధ యంచు తా
నెడదను దల్చినట్లుగను, నీరసమొందగ నాదు గుండెయున్.

అడుగుల పైన వాలితని, యాదరమించుక జూపు మారుగా
బుడిబుడి పల్కులేవొ నిటు పుట్టెడు యిచ్చుట యెందుకోగదా?
అడిగితినంచు నీవిధిగ నబ్బురమొందుదు రేమొగాని, నే
గడుపున పుట్టినట్లయిన కమ్మని పద్యములిచ్చియుండదా?



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పం.చా

శుభప్రదాత వాణియంచు చూపినేను గారవం
ప్రభాత వేళయందె లేచి ప్రస్తుతించి భక్తితో
త్రిభంగి నేదొ రాల్చమంచు తెల్పుకోగ కోరికన్
అభాసు పాలు జేసెనిట్లు నంద జేసి పేరుగా..
మభావ ముంచునొక్కొ ముద్దు బిడ్డనైనచో?

అమోఘమైన కాన్క లిచ్చి యాదరించునందరిన్
నమస్సులిచ్చి మ్రొక్కుచుండు నాకు మాత్ర మీపిధిన్!!!
సమస్తమైన విద్యలిచ్చు సారసాక్షి యైననున్
సమానమైన భావముంచి సంతసింపజేయకన్
సమాజమందు నామెనెట్లు సన్నుతింతురో గదా!!!!

లయగ్రాహి

ప్రేరణనొసంగుచును నేరుపుచు క్రొత్తవె వొ,
ధారలకు తోడుగను ధారణను యిస్తూ

ఏరకము గోరినను నారకమునిచ్చి వడి
పారగను జేసినను నేరులుగ పల్కుల్

చేరుచును జెంతకును మీరినది ప్రేమమును
గారవము జూపుదును శారదకు ధాత్రిన్.

కోరినవి యిచ్చిమరి కూరిమిని జూపనిచో
వేరు పని లేనటుల జేరుదునె చెంతన్ ?

సుప్రభ
7-3-00 ( 5:15-6:00 AM)
( In Hotel room - Atlanta )



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆ ముందు రాత్రి, ఒక్కదానినే ఆ ప్రోగ్రాంస్
చూడటానికి విసుగు బుట్టి, ఒంటరిగా ఫీలవుతూ
మధ్యలోనే లేచి రూముకు వచ్చి ఆమెతో
అన్నాను.. మనసు బాగా లేక వచ్చేశాను ..కొంచెము
ఉత్సాహము వచ్చేటట్లు పద్యాలేమయినా యిస్తావా అని.
కావాలని త్రిభంగినే అడిగాను. మాటలు విన్నానని
సంకేతము పంపింది కాని, ఏమీ యివ్వలేదు..అక్కడ ఆ
ఒంటరితనము , ఇక్కడ యీమె నిరాదరణ అని అనుకొంటూ
నిద్రలోకి జారిపోయాను. ఉదయమే లేచి
ఆనిద్ర మత్తులోనే ప్రక్కనున్న ఆమె ప్రతిమను జూచి
అన్నాను..రాత్రి పద్యమడిగితే యెందుకని యివ్వలేదు
అని..వెంటనే మొదలైంది పద్యము..కోరినది మాత్రము
గాదు....



PDF created with pdfFactory trial version www.pdffactory.com

రావమ్మా శ్రీవాణీ...
---------------------

రావమ్మ శ్రీ వాణి.. రావమ్మా
కలవీణ మ్రోగిస్తు
కల హంస పైనెక్కి.. రావమ్మా..
రావమ్మా.. శ్రీవాణి ..రావమ్మా..

పదునాల్గు భువనాలు ..ప్రభ గుండె యనుకొని
కొలువుండి నా యెదను..
కూతురిగ భావించి.. కూరిమిని చూపించ
రావమ్మ శ్రీవాణి..రావమ్మా...

అపురూపమైనట్టి ఆ మాతృ ప్రేమను
అందించి నాకిట.. అలరించి అనిశము

అక్షరము దిద్దించి, ఆ విద్య బోధించి
వెలుగులను జూపించి..
నడిపించ మెల్లంగ..నాతల్లి వైపు..
రావమ్మ శ్రీవాణీ ..రావమ్మా..

గంధర్వులను మించు గానాల వినిపించి
భావాల పొంగించి పద్యాల వ్రాయించి
ప్రస్తుతుల జేయించ
రావమ్మ శ్రీవాణి..రావమ్మా..

చింతించ బోవను సిరులేవి లేవని
ఆశించ దలచను ఆ స్వర్గ సౌఖ్యము
నిన్నేమీ కోరను నేనింద్ర పదవిని
నీప్రేమే జాలును..నేనుండ హాయిగా

నీపాద సన్నిధి నిసుమంత చోటిడి
నీప్రేమ జూపిన నిరతమ్ము నాకిట
నీ నామ స్మరణము, నీరూప ధ్యానమె
నిలపైన నాకవ నిఖిలాండ భాండము
సేవింతు నిన్నింక శ్రీవాణి నమ్మవే..



PDF created with pdfFactory trial version www.pdffactory.com

తులలేని ప్రేమతో తూగించి నిత్యము
ఎనలేని భక్తితో నెదలోన నిలిపెద
ఇలపైన కొలిచెద...
రావమ్మా శ్రీవాణీ రావమ్మా..
సందియము నుంచక సత్వరమె రావమ్మా
రావమ్మా, శ్రీవాణీ రావమ్మా......

సుప్రభ
**8-1-2000**
**(ఉదయము -కరులో)**

*త్రిభంగి (49) యివ్వటానికి ఒక అరగంట ముందు
యిచ్చిన గేయము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పూబాలతో...ఒక నిముషం
----------------------------

చేతిలో ప్లేటు అలా పట్టుకొని పచ్చిక పైపు
చూస్తూండిపోయాను..రెండు పక్షులు ఒకదానినొకటి
తరుముకుంటూ పైకీ క్రిందికీ ఎగురుతున్నాయి..కాసేపు
రెక్కల తపతపలు, మధ్య మధ్యలో కిచకిచలు,
మరలా అంతలోనే గుసగుసలు.
..ప్రేమ పక్షుల జంట.

వాటితోపాటు ఒక పది పదిహేను అడుగుల దూరంలో
చిన్ని కుందేలు ఒకటి గోధుమ వర్ణము
దేహముతో,గెంతుతూ పచ్చికలో దేనికోసమో
వెతుక్కుంటూంది..రాలి పోయిన కాయలో,గింజలో ఏం
దొరుకుతాయనో..

ఒక్కసారిగా నా చూపు దాని చెవుల పైన
పడింది..చెవుల పిల్లి అని దానికి పేరుందని
తెలిసినా ఆ చెవులను ఎప్పుడూ అంత పరీక్షగా
చూడలేదు...ఎంత పెద్దవో ,ఆ చిన్ని ముఖంతో
పోలిస్తే !

అంత పెద్ద చెవులున్న దానికి శ్రవణ శక్తి
ఎటువంటిదో మరి! పలుచగా పిశాలంగా రేకుల
మాదిరిగా ఉన్న ఆ చెవులు రెండూ అటూ యిటూ
ఊగిస్తుంటే సీతాకోక చిలుక రెక్కల లాగ చూడ
ముచ్చటగా అనిపించి దానివంకే చూస్తూ
నిల్చున్నాను, చప్పుడు చేయకుండా.

ఏదో దొరికినట్లుంది.. ముంగాళ్ళు రెండిటితో పట్టుకొని
తినబోతూ, నా చూపులు ఏమైనా వాడిగా
గుచ్చుకొన్నాయేమో పాపం ! చివాలున తల నెత్తి
చూసింది.అంతే.ఒకటే పరుగు....



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నవ్వుకొంటూ తల నెమ్మదిగా తిప్పాను
నేనూ..ఎదురుగా గులాబి మొక్క..పచ్చగా ఉన్న ఆ
కొమ్మల మీద యెన్నో వాడి, ఎండిపోయి, నేడో రేపో
నేల పైకి రాలిపోవటానికి సిద్ధంగా నున్న పూలు
కొన్ని, వానితో పాటే నిండుగా విచ్చుకొన్న
గులాబీలు రెండు...
ఒకే యింట్లో కాటికెదురు జూచే వాళ్ళూ, కన్నె
పిల్లలూ...ఏదో మనసులో కదలటం
మొదలుబెట్టింది..అణచుకోలేని భావము...పళ్ళెము
ప్రక్కన పెట్టి చిన్నగా అడుగులు ముందుకు వేశాను....

పూవుకు దగ్గరగా అంత పెద్ద ముళ్ళేమీ
కనబడలేదు..నెమ్మదిగా కొమ్మను అందుకొని ఒక్క
నిముషము కళ్ళు మూసికొని పరిమళాన్ని ఆస్వాదిస్తూ
నిల్చుండిపోయాను... మూణ్ణాళ్ళ జీవితమే దానిది
కూడా..అయినా అది ఉన్నన్నాళ్ళూ మనసుకు హాయిని
కలిగిస్తుంది ..అందాలు, గంధాలు పెదజల్లుతూ.

ఒకరితో పోటీ లేదు, అది లేదు, ఇదిలేదు అని
అసంతృప్తి లేదు..నేర్చుకోగలిగితే దానినుండి
యెన్ని పాఠాలు నేర్చుకోవచ్చో...అదే కాదు.
ప్రకృతిలో ప్రతిదానినుంచీ ఏదో ఒకటి
నేర్చుకోవచ్చేమో..

కొమ్మ మీద పక్షుల జంట కలకలారావాలతో
మరల వాస్తవంలోకి వచ్చి గులాబి వంక
చూసాను.. ముట్టుకొంటే కందిపోయేటట్లున్నాయి పొరలు
పొరలుగా, సుకుమారంగా ఉన్న రేకులు .
వణకిపోతున్నాయి ఎందుకో! భయంతోనో, చల్లటి
చిరుగాలికో. ఏదో చెప్పాలని
తహతహలాడుతున్నట్లు అనిపించసాగింది.

రేకులే పెదవులైతే, అవకాశము నిస్తే యేం
చెప్తాయో! నెమ్మదిగా చిన్ని ముద్దు పెట్టి అడిగాను. ఎందుకలా
భయపడి పోతావు? నిన్ను త్రుంచటానికి
వచ్చానని అనుకొంటున్నట్లున్నావు...త్రుంచేదానినయితే
యిన్నాళ్ళు యీ మొక్క పైన ఉండనిచ్చే దానినా?



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎవరి జడలోకో , ఏ పూజా గృహానికో
చేర్చేదానిని...భయమక్కరలేదు..కొమ్మనుండి వేరు
చేయనులే! నీ అందానికి మోహితురాలినై
ఒకని ముషము నీతో గడుపుదామని వచ్చాను
అంతే ...నీవే శారదవైతే, నీకూ ఆమె
మాటల నిచ్చి ఉంటే ఏమి చెప్పేదానివో గదా
అంటూ....నెమ్మదిగా చెంపలకు ఆనించుకొన్నాను..

కనుబొమల మధ్య నేదో అలికిడి.
అవ్యక్తమైనది శక్తి యేదో తిరుగుతున్నట్లు.వెంటనే
ఆపాదమస్తకము పిద్యుత్ప్రవాహము ప్రసరించి...ఆ
పూరేకుల లాగానే నా తనువు కూడా వణకటము
మొదలు పెట్టింది...

జగమంతా వ్యాపించిన శక్తిని, యీ పూవులో కూడా
ఉన్నానని నాకు చెప్పటానికే నన్ను ఇక్కడికి యిలా
రప్పించిందని తల్లి అర్థము అయింది.. మనసులో ఏవో
వాక్యాలు తిరగటం మొదలుబెట్టాయి..

సర్వ చైతన్య రూపాం తాం
ఆద్యాం పిద్యాం చ ధీ మహి
బుద్ధిం యో నః ప్రచోదయాత్

నెమ్మదిగా శిరసు వంచి చేతులు రెండూ జోడించాను..

సుప్రభ
**7-24-2000**
సాయం సమయంలో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శారదా ప్రదేశము
-----------------------

అందమైన దేశము అమ్మ వాణి దేశము
అలరజేయు దేశమా శారదా ప్రదేశము

వర్ణమాల లన్నియు వన్నెలొలుకు పూవులై
పలుకరించు దేశము పరిమళించు దేశము

అందమైన ఊహాలే చిందులేయ గుండెలో
అమ్మవాణితోడ నే నాడుకొనెడి దేశము
పాడుకొనెడి దేశమా శారదా ప్రదేశము

చిట్టి పొట్టి కవితలే చిందులేయు జింకలై
మురియజేయుదేశము ముచ్చటైన దేశము
శారదా ప్రదేశము

కావ్యకన్య లందరూ కలసి తాము ఒక్కచో
కబురులాడు దేశము కంజ నేత్రి దేశము
శారదా ప్రదేశము

అమ్మవాణి పలుకులే అమృతంపు ఊటలై
ఆకలంత బాపగా ఆర్తినంత దీర్చగా

అమ్మవాణి చూపులో చందమామ వెన్నెలై
వెలుగూర్చు దేశమా శారదా ప్రదేశము

విద్యలన్ని వెలుగులై వేడ్కజేయు చుండగా
వేదఘోషయంతటా మారు మ్రోగుచుండగా

వేద్యమైన దైవమే వీణపట్టి పాడగా
సరసమైన గానము సాగిపోవ నిత్యము

భాషలన్ని తానుగా భావమంత తానుగా
సాహితీ స్వరూపమే సందడించ ముందర
అలరజేయు దేశమా శారదా ప్రదేశము..
సాటిలేని దేశమా శారదా ప్రదేశము..



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సుప్రభ
8-4-2000
10:30



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## పడవెక్కి పోతుంటే

---------------------

పడవెక్కి పోతుంటే పాటొకటి విన్నా
నను జేరి చిరుగాలి నా చెవిని నూద

తెరచాప ఆడంగ చిరుగాలి నచట
నటనాల జేస్తూను నా చిన్ని పడవ

అటువూగి ఇటువూగి అలలందు తూగి
సాగేటి సమయాన తొలిసంజ వేళ

నురుగులతో తరగలతో ఉరుకంగ కడలి
ఎగిసెగిసి పడుచుండ ఎద లోన తెరలి

పడిలేచే తరగలపై కిరణాల కాంతి
హృదయాన కలిగించ ఎరుగనిది శాంతి

తనువేమో పులకించ తుంపరలు తగిలి
వినిపించే నొక పాట వినమంటు గాలి..

గతమందు జరిగినది కథ నొకటి చెబుతా
ఇనుకోవే నా తల్లి ఇనుకోవే యంటు

మొదలెట్టి ఓ కథను తుది దాకా పాడ
ఊకొడుతూ సాగంగ ఊరొచ్చే దాక

ఎద కరిగి కన్నీరు మున్నీట జారె
అది చూడ లేకినుడు అస్తాద్రి కరిగె..

మలిసంజ రంగులవి మారంగ వేగ
ఇలపైన క్రమ్మేను ఎదలోని వగపు.
ఇలపైన క్రమ్మేను... ఎంతెంతో నలుపు...

సుప్రభ
8-6-2000



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఏవో పద్యాలు టైపు చేద్దామని కంప్యూటర్ దగ్గరకు రాగానే ప్రక్కన టీవీ లో ఈజిప్ట్ లో ఒక నదిపై సాగుతున్న చిన్ని పడవ కనిపించింది..వెంటనే మొదటి వాక్యము తిరగటము మొదలు పెట్టింది.ఇక్కడ నా ట్యూన్ మొదలైంది.. అక్కడ ఆ టీవీ ఆగిపోయింది :-)



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మ కార చతుష్టయము +
త్రిభంగి
---------------------------

మత్తకోకిల

తప్త కాంచన సన్నిభ మ్మగు తల్లిరూపము గుండెలో
దీప్తినొందుచు నుండనిత్యము దివ్యమైనది కాంతితో
గుప్తమైనది భావనేదియొ గుండెపెల్వడి వేగమే
తృప్తిగూర్చగ గంటమందున తీయ తీయని పద్యమై
ప్రాప్తమైనవి పద్యమాలలె భాగ్యమంచును దల్చుచున్
ఆప్తబంధువు రీతి వాణిని ఆదరించెడి సుప్రభన్

మానిని

వేగమె నాకిట పల్కుల నిచ్చిన విద్యల తల్లిని దల్చి మదిన్
నాగఫణీంద్రునకందగ జేయుచు నాదగు భక్తియు గారవముల్
ఆగమవేత్తలు,పెద్దలు,పిన్నలు ఆంధ్రులకందరకిచ్చి నతుల్
వేగిరమింకను తెల్పుదు కోరిక వేడగ దల్చిన వృత్తమునే

మలయజము (పంచపాది)

అనయము నందర నలరగ జేసెడి
అలికుల వేణియు నలర సభన్
మనసుకు నచ్చిన మలయజమొక్కటి
మగువకొసంగగ మనసవగా
వినయము జూపుచు వినతిని తెల్పుదు..
వినియుట ఆంధ్రులు విరియ మదిన్,
మనసులు అన్నియు మధురిమతోడను
మరిమరి పాడగ మహితముగా
ప్రణుతిని సల్పుడు పలుకుల తల్లికి
ప్రభయుట కోరిన ఫణితినికన్



PDF created with pdfFactory trial version www.pdffactory.com

త్రిభంగి

అభి రుచి నెరిగిన విబుధులు ప్రియముతొ
సభ కిట రమ్మని పిల్వన్, మది దల్వన్ నా విధిచెల్వన్

అభి మత మెరిగిన త్రిభువన జనసియు
నభ మును వీడుచు రాగా, పద మీగా, సుప్రభ తేగా..

ప్రభయడిగిన గతి ,సభి కులు అలర, సు
లభ మగు పల్కులతోనే, సభపైనో, మీకళపైనో
........................(వారిపైనో).....

విభ వ ము గదురగ సభ నిట నుడువుడు
అభినవ భారతి వోలెన్, యిక రాలన్ పల్కులు మ్రోలన్
......................................(పల్కుల పూలున్)

-------

మత్తేభ విక్రీడితము

అవధానంబును జూడరండనుచు మీరావ్హాన మున్ పంపగా
అవునంచున్నిట పల్కబోక నెదియో అభ్యంతరం తెల్పినన్
కవితా భారతి పల్కబోదు కినుకన్. కాబట్టి నేవచ్చి
మీ
కవనంబయ్యది ఆలకించి సభలో కైమోడ్చెదన్
భక్తితో..

సుప్రభ
7/28-29/00
After 11:30 Pm



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**7/28 11:15PM** కు సందేశము అందింది .కాశీనాథుని ప్రసాద్ గారు పిలిచారని...వెంటనే ఫోన్ జేయగానే అటువైపున నాగఫణిశర్మ గారు పలకరించి అవధానానికి వస్తున్నారా అని అడిగితే తడబడిపోయి ,అప్పాజోస్యుల వారి యింటికి వస్తానని మాటయిచ్చాను..న్యూయార్క్ వచ్చి అవధానము జూసి అక్కడకు వెళ్తే ఆలస్యమవుతుంది ,కుదరక పోవచ్చని చెప్పాను.కాని ఆయన వేరే ఏదో మాట్లాడి మరల పదినిముషాలలో పిలిచి చెప్పండి అంటే ,అభిమానంతో పిలిచి అలా అడిగితే కాదంటే బాగుండదేమోననుకొంటుంటే మత్తేభము యిచ్చిందామె అయిదు నిముషాలలో .

ఆమె అభిమతము ఇలా ఉందని సరే వెళ్ళి కాసేపు ఉండివద్దామని, అవసరము వస్తుందేమోనని మిగిలినవి వ్రాశిపెట్టుకొన్నాను..కాని అవధానానికి వస్తానని చెప్పికూడా వెళ్ళలేక పోయాను...ఆయన అభిమానము అంతా ఆగ్రహంగా మారి ఉంటుందేమో తెలియదు. ఎటూ కష్టపడి వ్రాశాను కదా అని తెరకు పంపిస్తున్నాను

మానిని వృత్తానికి కొంత మంది మూడు యతులూ, కొంత మంది ఒక్కటే పెట్టటమూ కావ్యాలలో కనిపిస్తుంది.

సాధారణంగా అందంగా వస్తుందని మానిని కి నేను మూడు యతిస్థానాలూ పాటించినా , నిద్ర మత్తులో ఈ రోజు మాత్రము ఆలోచించే సమయమూ, ఓపికా లేక రెండవ పద్ధతిలో ,తేలికగా ఉంటుందని ఒక్కచోటే యతి వాడాను

నిజానికి త్రిభంగి సరదాగా అప్పాజోస్యుల వారికి తీసికెళ్ళాలని అంతకు ముందే మొదలుపెట్టినది .ఈ ఫోన్ కాల్ వచ్చేసరికి పైవిధంగా మార్చివేశాను
:-) ....



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పత్రిక కంపగా..
------------------

ఉ.

పత్రిక కంపగా వలయు పద్యము తీయవె తల్లియంచు, నే
నాత్రుత నాపజాలకను నాకిట వచ్చిన రీతి లోన నో
స్తోత్రము జేయుచుండినను చూపవు నీ దయ! రాతిగుండెయా!
పాత్రత లేని దాసినని భావము నొందుచు జంకుచుంటివో!
స్తోత్రము చాలలేదనుచు చూపగ దల్చవొ ప్రేమనాపయిన్?

పుత్రుల కేమొ యిచ్చెదవు పుట్టెడు సంపద కోరబోక,యీ
పుత్రిక పూజ జేసినను మోదము గూర్చవు. ఏమి తల్లివో?
స్తోత్రము కైన కొంచెమపి సొంపగు పల్కుల రాల్చబోవవే!
చిత్రము కాదె నీ పనులు !చెప్పిన నిచ్చట సిగ్గు యౌనులే...

పంపను కైతలేమియని వారలు కొందరు నొచ్చుకోగ, నే
పంపెడివేమి నచ్చవని భావము నాకిట కల్గుచుండ,నన్
జంపెదవీవు యీగతిని చక్కని దొక్కటి జార్చబోక.నీ
కొంపలు కూలిపోవునటె కోరిన రీతిని పద్యమిచ్చినన్!

అన్నలు దమ్ములందరును ఆంధ్రుల సాహితి గోష్ఠి
పేరుతో మన్నన జేసి తల్లివని మాటల దండల వేయుచుండగా
కన్నులనప్పగించి యట కాంచగ మందువ చేతగానటుల్
నన్నొక పద్యమాలికయు నా సభ నందున వేయనీయకన్
:-)

సుప్రభ
8-6-2000
(ఉదయము -
కారులో)



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పదిరోజుల తరువాత పెళ్ళి నిన్న మెయిల్ చూచుకొంటే చికాగో సాహితీ సదస్సుకు సంబంధించిన సమాచార పత్రము ఏదో కనిపించింది. అదిజూచి ఈరోజు ఆమెతో అన్నాను..పంపించే ఉద్దేశ్యము లేదా, యిచ్చినా నచ్చవనా ..పద్యాలనీయుటము లేదు? అని. ఇంకే మీ దొరకనట్లు ఆ మాటలే మరల నాకు పద్యాలుగా అప్పగించింది .ఏమి కోరుకోవాలో కూడా తెలియని మందమతినై ఒకప్పుడు ఆమెకు విన్నపము జేసికొన్నాను .." పలికిన పల్కులన్నియును పద్యము కాగను దీవనీయవే " అని. ఆ మాట గుర్తు జేయటానికే అప్పుడప్పుడు యిలా చేస్తున్నట్లుంది :-))



PDF created with pdfFactory trial version www.pdffactory.com